# స్థానిక శాఖామంత్రి శ్రీ చంద్రమౌళిగారి శ్రీహరికోట పర్యటనము



చంద్రమౌళిగారు మద్రాసునుండి 8 తేది వుదయం కారులో 8 గంటలకు తడ చేరిరి. కలెక్టరు, బకింగ్‌హాం కెనాల్ యింజనీరు, వేణుగోపాలరెడ్డి మున్నగువారితో కలసి తడనుండి పడవలో బయలు దేరిరి.

బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి, రేబూరు సుబ్బ రామరెడ్డిగార్లు అరగంట ఆలస్యంగావచ్చుటచే ప్రయాణం సాగించుటకు వీలులేక వెనుదిరిగి వెళ్లవలసి వచ్చెను.

## వేనాడు

మంత్రివర్గము 10 గం.లకు వేనాడుచేరి పారుల స్వాగతాన్నందుకొనిరి. సాయంత్రం బహిరంగసభ జరిగెను. అధ్యక్షులు వేణుగోపాలరెడ్డిగారు తడనుండి వేనాడుకు పడవలరవాణా సౌకర్యము కలిగించవలెననిరి, సూళ్ళూరుపేటనుండి కొంతదూరం రోడ్డు, కొంతదూరం కాలువ ఏర్పాటుచేయవలెనని, వుప్పునీటినుండి పంటభూములకు మధ్య గట్లుపోయించవలెనని, రోడ్డులు మరమ్మత్తు చేయించవలెనని, వున్నతపాఠశాలనైనా పూర్తిపోషించేదిగా చేయవలెనని చెప్పిరి.

మంత్రిగారు తక్కిన అన్ని విజ్ఞప్తులకు సమాధానంచెప్తూ స్వరాజ్యమొచ్చినతర్వాత అన్ని వారికి తలు ప్రభుత్వానికి నెత్తినబడినవని, అన్నిటికంటే ఆహారసంక్షోభమొకటి దాపరించిందని, తక్కిన సౌకర్యాలన్నీ ఒక్కనాడు సాగించలేము గాని ఓపిక పట్టి వుండవలసిందని, ఆహారవిషయంలో ఎన్నిరోజులున్నా వాటిని ఏకరువుపెట్టి ప్రయోజనం లేదని, ఆహారం వుత్పత్తిచేసేదాంట్లో రైతులు తీవ్రంగా కృషిచేసి దేశాని కుపకరించవలెనని చెప్పిరి.

అటవీ సౌకర్యాల విషయములో, 500 దాకా రొరువులున్నవనియు, లక్షకుపైగా ఖర్చగుననియు, వొంరంబోకులోని గుంటలకుమాత్రం ప్రభుత్వమివ్వగలదనిరి. స్వంత చెరువుల విషయంలో మండలాలోమాదిరే కొంత ప్రభుత్వం సహాయపడవలసి వుందనియు, వ్యాప్త విషయంలో ప్రజలు కలసి కట్టుగా పనిచేసికొనవలెననిరి. ఉప్పునీటికి పంటపొలాలకు మధ్య గట్ల విషయంలోనే ప్రభుత్వం కొంత కృషిచేస్తున్నారు. కొంతకాలం ఓపిక పట్టవలసినదనిరి. మధ్యాహ్నం అపాలింతమంతా తనిఖీ చేసిరి.

## శ్రీ హరికోట

వుదయం వేనాడునుండి బయలుదేరి 10 గం.లకు కొత్తరేవు చేరిరి. అధికారులు, ప్రజలు స్వాగతమిచ్చిరి. అధ్యక్షులు పెట్లూరు పురందర రెడ్డిగారు మాట్లాడుతూ అక్కడి పరిస్థితులను వివరించి చెప్పి చలిజ్వరము, బోదకాలు, వుదరవ్యాధులతో బాధపడే వారిని, అన్నాతురులను చూపించిరి.

వెనక దుగరాజపట్నం, కొత్తపట్నం, తమ్మినపట్నం మున్నగు సముద్రప్రాంత రేవుపట్టణాలలో బురిగూరా ప్రాధాన్యం వహించి వుండినదనియు, సారవంతమగు అడవులు, భూములు, పంటభరితములగు ప్రదేశములు కలవేగాని, దినదినం విర్మానుష్యమైపోతున్నదనియు అధ్యక్షులు చెప్పిరి. ముఖ్యముగ సూళ్ళూరుపేటనుండి రోడ్డువేసి రవాణా సౌకర్యాలు వృద్ధిచేయవలెనని, మంచి నీటివసతి కల్పించవలెనని, వైద్యాలయములు అభివృద్ధిపరచవలెనని చెప్పిరి. అక్కడ వచ్చినవారిలో ఒక్కరి శరీరంలో గూడా వలిమెడు నెత్తురులేదు, పాలిపోయినముఖాలు, దిగలబడ్డపొట్టలు, రామ! రామ!! అదృశ్యం చూడ సాధ్యంగాదు.

మంత్రిగారు విజ్ఞప్తులకు సమాధానం చెప్తూ అడవులను తీసివేయడం వర్షానికి వ్యతిరేకమనియు, కావున మలేరియా నివారణప్రయత్నానికి కేంద్రప్రభుత్వ కృషి విజయవంతమగుటలో యీప్రదేశమంతా ఆయురారోగ్య సంభరితములై, సస్యశ్యామలములై కళకళలాడుచుండగలవనియు చెప్పిరి. తర్వాత పాడుబడిపోతున్న దేర్‌పేటను మూసివేయబడిన వైద్యాలయాన్ని, పాఠశాలను, యిండ్లను చూచిరి. ప్రజలు అనైక్యపడి గ్రామాలు వదలి పోరాదనియు, వుపాధ్యాయులు, వైద్యులు నివసించడానికేర్పాటు మీరిస్తే యిక వైద్యసహాయం విద్యాసహాయానికి ప్రభుత్వం సహాయపడగలదనిరి.

తర్వాత మంత్రిగారు బయలుదేరి పడవలో సాయంత్రానికి తడ చేరిరి. కేవాటి కుటుంబానికి సంబంధించిన తడవద్ద రాచకండ్రిగలో వారి ఆతిథ్యము స్వీకరించి మద్రాసుకుపోయిరి.

— మా. ప్ర. వి.

(మంత్రుల పర్యటనంలో ఆయాప్రాంతపు కావసవద్యులతో ముందుగా సంప్రతించి, ముందుగా ప్రోగ్రాము నిర్ణయించుకొన్న ఎడల ప్రజలకు యింకా ఎంతో వుపకరించియుండేదని మా సూచన.

—సంపాదకుడు.)

## వయోజనులకు పుస్తకాలు: గడువు పెంపుదల

వయోజనులకయి సరళ వాక్యంలో 12-18 పేజీల పెద్దప్పు పుస్తకాలు రకరకాలవి వడియొకట్టుగావ్రాసి పంపేవారిలో మొదటివారుగా పరిగణింపబడేవారికి పుస్తకానికి రు 50 లు బహుమాన మిస్తామని ప్రకటిస్తూ గవర్నమెంటువారు జూలై 1వ తేది గడువేర్పరచియుండిరి. ఇప్పుడాగడువు ఆగస్టు 1వ తేదీవరకు పెంచినారు. అంతవరకూ పుస్తకాలు పంపవచ్చును.


## చెన్నపురి కళావంతుల సంస్కరణ సంఘం

తే 4 ది సాయంకాలం పైడాపేటలోని సినీ క్రైరిస్టరు కొల్లపూరి సదాశివరావుగారి అధ్వర్యాన సువర్ణలతా ఏక్స్‌ప్రెస్ క్షాళనమందు అందరు వాస్తవ్యులు శ్రీయుత తామ్మకర్ల గోపాలకృష్ణమూర్తిగారి అధ్యక్షతను, సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ వి.వి. యస్. రాయ్‌బాస్టిగారు ఒక ప్రత్యేక సమావేశమును ఏర్పాటుచేసిరి.

ప్రస్తుతం కాకినాడలో జరుగనున్న చెన్నరాష్ట్ర కళావంతుల సంస్కరణ మహాసభ, జయప్రదముగ నిర్వహింపబడుటకు చెన్నపురినుండి యీ సంఘము వారు తమ సహాయ సహకారములకు సాధ్యమైనంతవరకూ అన్నివిధములా యొసంగి తోడ్పాటు వహించుటకున్నూ, సంస్కరణోద్యమ ప్రారంభంకూ, ప్రచ్ఛహాయులగు సంఘములకు ఉచితరీతిని సహాయము చేయుటకున్నూ తీర్మానించడమైనది.

ఉపాధ్యక్షులు శ్రీ కొల్లపూరి సదాశివరావుగారి అల్పాహారవిందుతో సభ ప్రారంభమైంది. కార్యదర్శి రాయ్‌బాస్టిగారి అభివందనములతో సభముగిసింది.

——మా. వి.



ప్రకటన: కేటు మొదలగు విషదారకంటు మాచే తయారుచేయబడిన అత్యద్భుతమైన మందునే వాడుడు. 5 నిమిషములయందు నివారణ అగును. పరీక్షించిచూడండి. వివరాలకు:.
కె. లక్ష్మయ్య అండ్ సన్సు
మగూడుపల్లపల్లి — హిందూపురము P. O.

కావలి డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

అసలు నె 111 of 1948 రు.

తమ్మంశెట్టి రంగయ్య .... వాది.

(1) మరిచేం రంగనాయుడు (2) షేక ఖాజ మియ్యాసాహెబు సాకిన్ విలసమూరు - పురయగిరి తాలూకా. —ప్రతివాదులు.

వాదికాపున ప్రతివాదులు వల్లబడిపట్టిన గిట్ట - కట్టుసామానుల క్రియం మొత్తంలో ప్రతివాదులు చెల్లించినదిలేమ విల్క అసల్ హాయిదాలు రు 1718–10–6 లకు వాది ప్రతివాదులపైన ఈ వెంబడిన దావాచేసియున్నారు. పదరుదావాలో ప్రతివాదులకు నోటీసునిమిత్తం తే 5—8—1948 దికి వాయిదా వేయబడియున్నది. గనుక వాయిదాలోజని ఆక్షేపణ ఉన్నయెడల తెల్పుకోవలెను.

మకాం—కావలి 8—7—48 వసుమర్తి సత్యనారాయణ. వాది ప్లీడరు.

మంచి రకాలు
★
బెంగుళూరు
బెనారసు
బెంగాలు
మిల్లు
ఖన్నీ
చేనేత
అన్నిరకాలూ
తక్కువ ధరలకు
దొరికేచోటు
రాయవరపు శంకరయ్య శ్రీ సన్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు

చలువ
సౌఖ్యము
నిచ్చును



వనమూలి
కోషధులచే
తయారుచేయబడినది
శ్రీ విన్సోలియా
నెల్లూరుజిల్లాకు—ఒంగోలు బవునాకురి స్త్రిబ్యూటర్సు:-
ది ఇండిపెండెంటు జనరల్ స్టోర్సు.
స్టోన్‌హవుసుపేట — నెల్లూరు.

నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును.

నెల్లూరుకుగూడా వచ్చుచున్నది!
మురళీ పిక్చర్సువారి
భక్త శ్రీయాళ (తెనుగు)



తారాగణం:—గగ్గయ్య - సి. ఎస్. ఆర్. - ఆంజనేయులు - రాజారావు
కేసరి - కుంపట్ల - మాస్టర్ పద్మనాభం - ఋషేంద్రమణి - సుందరమ్మ
డైరెక్టరు: జి. ఆర్. రావు.
కెమరా: ఆర్.యస్. గోఖ్లే - సౌండు: పి.జి సి. మండోడి - మ్యూజిక్: సుబ్రహ్మణ్య దేవర
కేంద్రములు: శ్రీ దుర్గా కళామందరం - బెజవాడ
శ్రీ పాండురంగ సినిమా - ఏలూరు
శ్రీ శ్రీనివాస సినిమా - గుడివాడ
శ్రీరామా టాకీస్ - రాజమహేంద్రవరం
శ్రీ కృష్ణ సినిమా - విజయనగరం
స్టార్ సినిమా - బళ్లారి
న్యూ కోరిన్ - కాకినాడ
చాంద్ - కర్నూలు
ఉత్తర సర్కారులు: ఫేమస్ ఫిలిం ఎక్స్‌ఛేంజ్ — నెల్లూరు - బెజవాడ
రాయలసీమ: శ్రీ సాయినాధ టాకీ డిస్ట్రిబ్యూటర్సు—గుంతకల్
ఇతర వివరాలకు: మురళీ పిక్చర్సు 14 రు మద్రాస



శాస్త్రీయమైన
భృంగామలకతైలం
కల్పాశ్రమము :: నెల్లూరు

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)
పిల్లల లివర్ శ్రీ స్ప్లీను వ్యాధులను నివారించును
డాక్టర్ పిళ్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,
11, రత్నమూడవీధి, మైలాపూరు, మదరాసు.
కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవిల, తూర్పువీధి.
తిరుచినాపల్లి బ్రాంచి: 15, పుగళియపిళ్లైవీధి, తెప్పకుళం. P. O.
అన్ని మందులషాపులలోను దొరకును.

దంతరోగాలన్నిటికీ
దంత చికిత్సలకుగాని — పండ్లు కట్టుటకుగాని వీరిని చూడండి
★
డాక్టర్. యమ్. కె. రావు
కోమలవిలాస్ మిద్దెమీద.
ట్రంకురోడ్డు — నెల్లూరు




ప్రఖ్యాతి చెందిన
లక్ష్మీ సుగంధ
వక్కపొడి
అన్నిచోట్ల దొరుకును
లక్ష్మీ బీటల్‌నట్ వర్క్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు
★ వక్కలు పొడిచేసి యివ్వబడును

— నోటీసు —
❋

నెల్లూరు జిల్లా ఆత్మకూరుతాలూకా మహిమలూరు కాపురస్తురాలు పార్లపల్లి పాపిరెడ్డిభార్య రమణమ్మ యిందుమూలకముగా తెలియచేయడ మేమనగా:— నాకు (1) వెంకటసుబ్బయ్య (2) గోపాల కృష్ణయ్య (3) వెంకటేశ్వర్లు అను ముగ్గురు మైనరు కుమారులున్నారు. నా భర్త పాపిరెడ్డి పితార్జితం తాలూకా బొమ్మవరంగ్రామంలోని కొంతభూస్తిని, నాపుట్టింటివారు నాకు యిచ్చిన స్త్రీధనం నగలు కొన్నిన్ని విక్రయించి, మహిమలూరుగ్రామంలో ఇల్లు వగైరాఆస్తిని తనపేరట విక్రయించుకొని, నా భర్త పాపిరెడ్డి మైనరుపిల్లకాయలము, సదరు యింటిలో కాపురంవుంటున్నాము, యింకా బొమ్మవరం గ్రామంలో, పితార్జితం తాలూకు భూములు, యిండ్లు వున్నవి. షుమారు 1 సంవత్సరం క్రిందటనుండి, నాభర్త పాపిరెడ్డి దుష్ప్రవర్తనంకులోనై ఇంటిలో వుండు, నా స్త్రీధనంతాలూకునగలను నాకుతెలియకుండా తీసికొనిపోయి నెల్లూరులో విక్రయించి, ఖర్చుపెట్టుకొని యింటి పరిమేయమున్నూ, మైనర్లపోషణ సహా విచారించక యింటిలోలేకుండా అప్పులచ్చుట వుంటూ మైనర్లకు హక్కుగలయాసదాస్తిని విక్రయించుటకు ప్రయత్నముచేయుచున్నారు. ఇతరులు యెవ్వరేగాని. సదరుఆస్తిని, విక్రయించుకున్నయెడల సదరు విక్రయము చెల్లకపోవుటయేగాక మైనర్లకుకలుగు నష్టమునకున్నూ, నా భరణమునకున్నూ, సదరుఆస్తి బాధ్యులుదారీగా వుంటూవున్నదని తెలియచేయడమైనది.

—పార్లపల్లి రమణమ్మ-




స్వచ్ఛమైన
నీలగిరి
తైలమును
వాడండి
సారయియాడిపో
— నెల్లూరు. —

ఈశ్వరుల
రత్నపురుషలేహ్యం
ఆంధ్రదేశ
మునందు మొదటినుండియు
ప్రసిద్ధికెక్కినది.
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి

మనవి
ఆనందసుధ సమస్త వ్యాధులకు 8 డ్రా సీసా రు 3—0—0.
ఆరోగ్యసుధ సమస్తసెగ సవాయి వ్యాధులకు మేహములకు 60 మాత్రలు రు 4—0—0.
స్త్రీసుధ స్త్రీల సమస్త వ్యాధులకు 60 మాత్రలు రు 4—0—0.
Note:- మా 260 రకముల మందులను మా గ్రంధములను మావద్దను మా ఏజంట్లు అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగా నుండును.
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు.
రాజమండ్రి :: (M.S. M, BY.)

శాస్త్రీయ ఆయుర్వేద
పేటెంటు ఔషధములకు..
క్షీరసముద్రం ఫార్మసీ
రాజమండ్రి

పక్షవాతమునకు
PARALYSIS CURE (Regd)
మామందు ఆశ్చర్యంగా పనిచేస్తుంది. అన్యారి బాధనుండి మిమ్ము విముక్తుంచేస్తుంది. పగుల పడనవసరంలేదు. వారంమందు రు. 7—0—0.
డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు

Printer, Publisher & Managing Editor N. V. Rama Nayudu, Zamin Ryot Power Press, 170 Thipparajuvari St, Nellore.